TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 02, బుధవారం, సెప్టెంబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 118 తెలుగువారి పత్రిక..... మీ కోసం

కెసిఆర్‌కు ఎదురుగా వచ్చే దమ్ముందా?

-కెసిఆర్ అంటే అనుక్షణం భయంతో చస్తున్న రేవంత్-ఆంధ్రాకు నీరు తరలిస్తున్నా అడ్డుకోని అసమర్థ సీఎం

-మీడియా సమావేశంలో మండిపడ్డ జగదీశ్ రెడ్డి-మిర్యాలగూడ సభ నిర్వహించి తీరుతామని వెల్లడి

02

భారత్‌కు మరిన్ని ఎస్-400 ట్రంఫ్ క్షిపణి వ్యవస్థ

రష్యాతో డీల్ కుదుర్చుకోనున్న భారత్

న్యూఢిల్లీ,సెప్టెంబర్1(తెలంగాణ మంజీరా):

'ఆపరేషన్ సిందూర్'లో సమర్థవంతంగా పనిచేసిన రష్యన్ ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థలకు భారత్ మరోసారి కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వీటి అవసరాలు పెంచుకోవాలని భారత రక్షణశాఖ నిర్ణయించినట్లు సమాచారం.

02

ఎంపీ ల్యాడ్స్ నిధులపై దుష్ప్రచారం తగదు

- ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదు
- ఎంపవర్డ్ ఇండియన్ సంస్థ నివేదికపై బండి

కరీంనగర్,సెప్టెంబర్1(తెలంగాణ మంజీరా):

ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగంపై దుష్ప్రచారాలు తగవని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎంపవర్డ్ ఇండియన్ సంస్థ విడుదల చేసిన నివేదికపై బండి స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా కేటాయిస్తున్న ఎంపీ ల్యాడ్స్ నిధులను వినియోగించు కోవడంలో పార్లమెంట్ సభ్యులు పూర్తిగా వెనుకబడ్డారన్న ఆ సంస్థ నివేదిక సత్యదూరమని బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ కింద పంపిన ప్రతిపాదనలకు సంబంధించి పనుల పురోగతి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదని పేర్కొన్నారు

అంతర్జాతీయ వర్సిటీల రాకతో ప్రపంచస్థాయి విద్య

గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా హైదరాబాద్

ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి పోస

హైదరాబాద్,సెప్టెంబర్1(తెలంగాణ మంజీరా):

హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి పోస్టు పెట్టారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లకు ఆసక్తి చూపిస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను యూనివర్సిటీ ఆఫ్ లండన్, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు

స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

బంగారాన్ని అనవసరంగా కొనకండి

- డెస్టినేషన్ పేరుతో విదేశాల్లో పెళ్లిళ్లకు దూరం కండి
- దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు
- దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించడం గర్వకారణం
- ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు అభినందనలు

అంతులేని శోకాన్ని మిగుల్చిన ప్రళయం

- ఇంకా వరదల్లో 275 మంది భారతీయులు
- ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపు

న్యూఢిల్లీ,సెప్టెంబర్1(తెలంగాణ మంజీరా):

నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో చెలరేగిన వినాశకర ప్రళయం అంతులేని శోకాన్ని మిగుల్చింది. ఈ ఘోర ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య వెయ్యి దాటగా.. 4,471 మంది ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. గల్లంతైన వారిలో కైలాస మానససరోవర యాత్రకు వెళ్లిన 275 మంది భారత పౌరులతో పాటు మరొక 128 మంది భారత సంతతి వ్యక్తులు ఉన్నారని విదేశాంగ శాఖ వెల్లడించింది.

మొదటిపేజీ తరువాయి

రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టినందుకు.. నిరసనగా ఈరోజు (మంగళవారం) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద గంటసేపు రోడ్డుపై బైఠాయించి మంత్రి జూపల్లి కృష్ణారావు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర నిర్వహించి దేశ ప్రజలను చైతన్యం చేశారని మంత్రి జూపల్లి ప్రస్తావించారు. అలాంటి కుటుంబంపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయడం దుశ్చర్యగా భావిస్తున్నామని అన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. ఉత్తరప్రదేశ్‌లోని అల్ది హల్ద్వానిలోని ర్యాలీ వేదికను ఎక్కారని.. శుద్ధి చేసిన వారిపై కేసు నమోదు చేయకుండా.. ఆ విషయాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడమేంటని ప్రశ్నించారు. 'మోదీ హటావో దేశ్‌కి బచావో.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అని మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు

అంతులేని శోకాన్ని మిగుల్చిన ప్రళయం

రోజురోజుకూ నదుల్లో మృతదేహాలు కొట్టుకొస్తుండటంతో నేపాల్ శవాగారాలన్నీ నిండిపోయి, మృతదేహాలను భద్రపరచడం, గుర్తించడం అధికారులకు అత్యంత సంక్లిష్టంగా మారింది. గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు నేపాల్ ప్రభుత్వం బాధితుల వివరాలతో పవర్ పాయింట్ స్లైడ్‌షోలను కూడా సిద్ధం చేసింది. ఈ విపత్కర పరిస్థితిలో మృతుల కుటుంబాలకు సహాయం అందించేందుకు ఖాట్మాండులోని భారత రాయబార కార్యాలయం ప్రత్యేక మార్గదర్శకాలను విడుదల చేసింది. నేపాల్ ప్రభుత్వం వెబ్‌సైట్‌లో విడుదల చేస్తున్న ఫోటోలు, వివరాల ద్వారా మృతదేహాలను గుర్తించిన పక్షంలో.. భౌతికకాయాలను స్వదేశానికి తరలించేందుకు స్థానిక అధికారులతో సమన్వయం చేస్తామని ఎంబసీ తెలిపింది. దీనికోసం నేపాల్ ప్రభుత్వం రూపొందించిన 9 అంచెల నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. ముఖ్యంగా మృతదేహ అవశేషాల డాక్యుమెంటేషన్, లభ్యమైన ఫోటోలు, వివరాలను నమోదు చేయాలి. అలాగే పోస్టుమార్టం నిర్వహణ, మరణానికి గల కారణాల నిర్ధారణ, అధికారికంగా వ్యక్తి గుర్తింపు, వేలిముద్రలు, డీఎన్ఏ, ఫోరెన్సిక్ శాంపిళ్ల సేకరణ, మృతుడి పాస్‌పోర్ట్ లేదా ఐడీ వెరిఫికేషన్, ఎంబసీ లేదా కాన్సులర్ సమన్వయ ప్రక్రియ పూర్తి, హ్యాండోవర్ మెమో, రసీదుల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. మృతదేహాలు బాగా కుళ్లిపోయి, ఆకృతులు దెబ్బతినడంతో గుర్తింపు ప్రక్రియ కష్టసాధ్యంగా మారింది. దీంతో నేపాల్ అధికారులు తాత్కాలిక పూడ్చివేతలను ప్రారంభించారు. ప్రతి శరీరానికి డీఎన్ఏ నమూనా తీసుకుని, ప్లాస్టిక్ బ్యాగ్‌లో ఉంచి ట్యాగ్, లోకేషన్ నంబర్‌ను కేటాయించి పూడ్చి పెడుతున్నారు. భవిష్యత్తులో డీఎన్ఏ మ్యాచ్ అయినప్పుడు కుటుంబ సభ్యులకు భౌతికకాయాల అవశేషాలను అప్పగించి తుది సంస్కారాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు.

మొదటిపేజీ తరువాయి

అంతర్జాతీయ వర్సిటీల రాకతో ప్రపంచస్థాయి విద్య

హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని చెప్పుకొచ్చారు. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ఇంపీరియల్ కాలేజ్‌తో చర్చలు సానుకూలంగా జరిగాయని వివరించారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌తోనూ సానుకూల ఫలితాలు వచ్చాయని తెలిపారు. ఎంఐటీ, అమెరికాలోని ఇతర ప్రముఖ విశ్వవిద్యాలయాల తోనూ చర్చలు ఫలప్రదమయ్యాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. సంయుక్త పరిశోధనలు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఓ ప్రణాళిక రచిస్తున్నామని అన్నారు. ప్రొఫెషనల్స్ కోసం ప్రత్యేక కోర్సులు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ విద్యా శక్తికేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో చేరేందుకు ఎవరు ప్రయత్నించారు?

కవిత దొంగచాటుగా కాంగ్రెస్‌లో ప్రవేశించే యత్నం చేయలేదా

ఎవరి స్వలాభం కోసం ఆమె విమర్శలు చేస్తున్నారో తెలుసు

కష్టకాలంలో మేము మాత్రమే కెసిఆర్‌ను వెన్నంటి ఉన్నాం

కవిత వ్యాఖ్యలపై మండిపడ్డ మాజీమంత్రి వేముల

నిజామాబాద్,సెప్టెంబర్1(తెలంగాణ మంజీరా):

కాంగ్రెస్‌లో చేరేందుకు పలువురిని కలిసి రాయబేరాలు నడిపిన కవిత తనను విమర్శించడం విడ్డూరంగా ఉందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కెసిఆర్‌కు నమ్మకబంట్లుగా ఉన్న వారిని విడదీసి పార్టీని బలహీన పర్చాలన్న ఎజెండాతో కవిత పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై వేముల ప్రశాంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. కవితను కేసీఆర్‌ను కలపడానికి ప్రయత్నం చేసిన, విడగొట్టడానికి ప్రయత్నం చేసిన విషయం కేసీఆర్‌కు బాగా తెలుసు. పార్టీ లైన్ దాటిన తర్వాత కేసీఆర్ కవితను పార్టీ నుంచి వేటు వేశారని అన్నారు. నేను, మా తండ్రి వేముల సురేందర్‌రెడ్డి టీఆర్ఎస్ పార్టీకి వ్యవస్థాపక సభ్యులం. 2001 తెలంగాణ ఆవిర్భావానికి ముందే టీఆర్ఎస్ పార్టీలో ఉన్నాం. టీఆర్ఎస్ అంటేనే ప్రశాంత్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి అంటేనే టీఆర్ఎస్ పార్టీ. కవిత మధ్యలో వచ్చింద్రు.. మధ్యలో పోయింద్రని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీతో నేను మంతనాలు చేశానని అంటున్న కవిత.. ఇప్పుడు కష్టకాలంలో కేసీఆర్ వెంట ఉన్నది నేనా.. కవితనా? అసెంబ్లీలో, అసెంబ్లీ బయట, జిల్లాలో రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నది నేనా.. కవితనా? అని ప్రశాంత్‌రెడ్డి ప్రశ్నించారు. లక్ష్మీనరసింహస్వామి సన్నిధానంలో ఉన్న నేను కాంగ్రెస్‌లోని ఎవరితో మంతనాలు చేయలేదు. కవిత కాంగ్రెస్‌తో మంతనాలు చేయలేదని చెప్పగలరా? కవిత రహస్యంగా కాంగ్రెస్ నాయకులతో మంతనాలు చేయలేదని చెప్పగలరా? అని ప్రశ్నించారు. నిరాధారమైన ఆరోపణలు ఎవరి లాభం కోసం కవిత చేస్తున్నారు? స్వలాభం కోసం వ్యక్తిగత ప్రతిష్టలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం కరెక్ట్ కాదు. నాపై నిరాధారమైన ఆరోపణలు చేసే హక్కు కవితకు లేదని అన్నారు. మొదటి నుంచి టీఆర్ఎస్ పార్టీకి వ్యవస్థాపక సభ్యులుగా ఉన్న వారిని కవిత టార్గెట్ చేస్తున్నారు. కేసీఆర్‌కు దగ్గరగా ఉన్న వారిని కవిత టార్గెట్ చేస్తుంది. ప్రత్యక్షంగా మా నాయకత్వాన్ని బలహీనపరిచి, పరోక్షంగా అధికార పార్టీకి కవిత న్యాయం చేస్తుందని ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. కవిత సభలో కన్నీళ్లు పెట్టుకోవడంపై స్పందిస్తూ.. రాజకీయంగా సింపతిని గెయిన్ చేయడానికి అని అర్థం అవుతుంది. అది ఆమె విజ్ఞతకు వదిలేస్తున్నాం. కవిత చేసే ఈ పనుల వల్ల కేసీఆర్ ఎంత మనోవేదనకు గురవుతున్నారో బిడ్డగా ఆమె ఆలోచించడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్. ఆయనపైన, కేటీఆర్‌పైన విమర్శలు చేయగా లేనిది మాపై చేయడం పెద్ద ఆశ్చర్యాన్ని కలిగించలేదు. కానీ బాధగా అనిపించింది. ప్రజల ముందుంచారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

జిడిపి వృద్ధిరేటు గణాంకాల గారడీ ధరలు మోత మోగిస్తుంటే వృద్ధి ఎలా సాధ్యం

ఇంత జరుగుతున్నా కూడా మోదీ ప్రభుత్వం మాత్రం వాస్తవాలను మరుగున పరిచి, గణాంకాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తూ ఉందని మండిపడ్డారు. త్రైమాసిక జీడీపీ గణాంకాలు దేశంలోని పరిస్థితుల్ని తప్పుగా చూపిస్తున్నాయని అన్నారు. వీక్ సెంటీమెంట్‌ను ప్రతిఫలించట్లేదని చెప్పారు. ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో భారత జీడీపీ 7.8 శాతం వృద్ధి సాధించడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. భారత్ ప్రగతిబాటలో దూసుకుపోతుంటే నిరాశావాదులు మాత్రం అసత్యాలను ప్రతిధ్వనిస్తున్నారని విమర్శించారు. ఈ వృద్ధి రేటు భారతీయుల సమష్టి శక్తికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఈ వృద్ధి రేటుకు కొనసాగించేందుకు భారతీయులు దేశీయ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా సూచించారు.

మొదటిపేజీ తరువాయి

ఎంపీ ల్యాడ్స్ నిధులపై దుష్ప్రచారం తగదు

తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపీ ల్యాడ్స్ కింద రూ.17.50 కోట్లు కేటాయించగా.. అందులో ఇప్పటికే రూ.16.47 కోట్లు వినియోగించామని ఆయన స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన వివరాలను గణాంకాలతో సహా బండి సంజయ్ మీడియాకు వివరించారు. 'కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి గత మూడేళ్లలో కమ్యూనిటీ హాళ్లు, బోర్‌వెల్స్, హైమాస్ట్ లైట్లు, సీసీ రోడ్ల నిర్మాణాల కోసం స్థానిక ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు 627 ప్రతిపాదనలు కలెక్టర్‌కు పంపాం. ఇందులో కరీంనగర్ జిల్లా నుంచి 313, హన్మకొండ నుంచి 39, జగిత్యాల నుంచి 45, రాజన్న సిరిసిల్ల నుంచి 151, సిద్దిపేట నుంచి 79 పనులకు సంబంధించిన ప్రతిపాదనలున్నాయి. వీటిలో 82.29 శాతం పనులకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆమోదం తెలిపారు. మిగిలిన పనుల మంజూరు అంశం ప్రాసెస్‌లో ఉంది. మొత్తంగా కేంద్రం కేటాయించిన రూ.17.5 కోట్లలో 94.1 శాతం మేరకు అంటే రూ.16.47 కోట్ల నిధులకు సంబంధించిన పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని కేంద్ర మంత్రి వివరించారు. ఇందులో 16వ లోక్‌సభ సభ్యుడిగా కొనసాగిన బోయినపల్లి వినోద్ కుమార్ తన ఐదేళ్ల కాలంలో వినియోగించని రూ.2.5 కోట్లను సైతం తాను ఖర్చు చేసినట్లు బండి సంజయ్ తెలిపారు. వాస్తవానికి స్థానిక సమస్యల పరిష్కారానికి సంబంధించి కేంద్రం ఏటా కేటాయిస్తున్న ఎంపీ ల్యాడ్స్ నిధులు సరిపోవడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా నిధులను ఏటా పెంచాలని కోరుతూ ఇప్పటికే ఎంపీల నుంచి కేంద్రానికి అనేక విజ్ఞప్తులు వెళ్తున్నాయని తెలిపారు. అయినప్పటికీ ఎంపీ ల్యాడ్స్ నిధులే ఖర్చు చేయడం లేదంటూ ఎంపవర్డ్ ఇండియన్ సంస్థ ప్రచారం చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల కేటాయింపు, ఎంపీల ప్రతిపాదనలు, జిల్లా కలెక్టర్ల ఆమోదం, వివిధ శాఖల అధికారుల కార్యాచరణ, అమలు, పనుల పూర్తి వరకు అనేక దశలు ఉన్నాయని తెలిపారు. ఇవేవీ పట్టించుకోకుండా ఏకపక్షంగా పార్లమెంట్ సభ్యులు ఎంపీ ల్యాడ్స్ నిధులనే వినియోగించుకోవడం లేదని ఆరోపణ చేయడమంటే బట్ట కాల్చి మీద వేయడమేనని మండిపడ్డారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు మరో 7 నెలల సమయం ఉన్నప్పటికీ తన వద్ద ఎంపీ ల్యాడ్స్ నిధులే మిగలలేదని, ఆ నిధులకు సంబంధించిన ప్రతిపాదనలన్నీ ఎప్పుడో సంబంధిత జిల్లాల కలెక్టర్లకు పంపామని వివరించారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం తన వద్దకు వచ్చే ప్రజల విజ్ఞప్తులను పరిష్కరించేందుకు అవసరమైన నిధుల కోసం సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ఫండ్స్‌ను కూడా సేకరిస్తున్నామనే విషయాన్ని ఆ సంస్థ గుర్తుంచుకోవాలన్నారు. ఇకనైనా ఎంపీ ల్యాడ్స్ నిధులకు సంబంధించి నగదు కేటాయింపు, ఎంపీల ప్రతిపాదనలు, జిల్లా కలెక్టర్ల ఆమోదం, వివిధ శాఖల అధికారుల కార్యాచరణ, అమలు, పనుల పూర్తి వరకు దశలవారీగా వాస్తవాలను ఆ సంస్థ పరిగణనలోకి తీసుకుని, వాటిని ప్రజల ముందు ఉంచాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు.

మొదటిపేజీ తరువాయి

స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి బంగారాన్ని అనవసరంగా కొనకండి

న్యూఢిల్లీ,సెప్టెంబర్1(తెలంగాణ మంజీరా):

ల భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు అభినందనలు చెప్పారు. 7.8 శాతం వృద్ధి రేటు నమోదవడంతో దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోందని అన్నారు. దేశ ప్రజల పట్టుదల, శక్తిసామర్థ్యాలు గొప్పవని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నా భారత్ వృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. భారత దేశ ప్రగతిని ఇలాగే కొనసాగించాల్సిన అవసరం ఉందని కూడా ప్రధాని చెప్పారు. ఆత్మనిర్భరత సాధించడం అవసరమని మరోసారి చెప్పారు. స్వదేశీ వస్తువులకు దేశ ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలు, బంగారం కొనుగోళ్లు వద్దని అన్నారు. విదేశీ మారకనిల్వల పొదుపు కోసం భారత్‌లోనే వివాహాది శుభకార్యాలు జరుపుకోవాలని సూచరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు. దేశ ప్రజలకు అభినందనలు. 7.8? వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కోవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోందని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు. పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. 'భారత్‌లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే.. దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. మనం స్వావలంబనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటే.. స్వాతంత్య్రం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉందని మోదీ పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే ప్రస్తుత వృద్ధి రేటు ఎక్కువ. అమెరికా– ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఇంధన సరఫరాకు అవరోధాలు వంటి పరిస్థితులను తట్టుకొని భారత ఆర్థిక వ్యవస్థ రాణించడం విశేషం. ఈ వృద్ధిని దేశ ప్రజలు వేడుకలా నిర్వహించుకోవాలి. అదే సమయంలో వికసిత్ భారత్ దిశగా కృషి చేయాలి. 140 కోట్ల మంది ప్రజల ఐక్యత.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని ప్రధాని అన్నారు.

భారత్‌కు మరిన్ని ఎస్-400 ట్రంఫ్ క్షిపణి వ్యవస్థ

మొదటిపేజీ తరువాయి

భారత వైమానిక దళం కోసం మరో ఐదు ఎస్–400 వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు జారీచేసిన టెండర్‌కు రష్యా స్పందించినట్లు సమాచారం. ఈ మేరకు 5 కొత్త వ్యవస్థలను భారత్‌కు విక్రయించేందుకు రష్యా అంగీకరించి నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి.

భారత సైనిక వ్యవస్థలో 'సుదర్శన్'గా పిలుస్తున్న ఎస్–400.. గతేడాది ఆపరేషన్ సిందూర్‌లో అదరగొట్టింది. శత్రువుల వైపు నుంచి వచ్చిన ప్రమాదాలను విజయవంతంగా అడ్డుకోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసిందని భారత రక్షణ వర్గాలు తెలిపాయి. ఎస్–400 పనితీరుకు సంబంధించి పశ్చిమ వైమానిక కమాండ్ అధిపతి ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా గతంలో ఓ పోడ్‌కాస్ట్‌లో కీలక విషయాలు వెల్లడించారు. పాకిస్థాన్ వైమానిక దళానికి చెందిన నిఘా విమానాన్ని 314 కి.మీ. దూరంలో ఎస్–400 కూల్చివేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంత దూరంలో భూమి నుంచి ప్రయోగించిన గగనతల రక్షణ క్షిపణి లక్ష్యాన్ని ఛేదించడం అత్యంత అరుదని నాడు రక్షణ రంగంలో చర్చ కూడా జరిగింది. ఎస్–400 అనేది ఒకే మిసైల్ కాదు. ఇందులో అత్యాధునిక రాడార్లు, కమాండ్ వ్యవస్థలు, వివిధ రకాల క్షిపణులు వంటి అనేక భాగాలుంటాయి. వీటిలోని కొన్ని క్షిపణులకు 400 కి.మీ. వరకు లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంటుంది. దీంతో శత్రు విమానాలు భారత గగనతలానికి చేరకముందే వాటిని గుర్తించి ఎదుర్కోగలవు. ఈ కారణంగానే భారత్ తన బహుళస్థాయి వైమానిక రక్షణ వ్యవస్థలో ఎస్–400కు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. 2018లో కుదిరిన తొలి ఒప్పందం ప్రకారం.. భారత్ మొత్తం 5 ఎస్–400 యూనిట్లను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందులో ఇప్పటివరకు 4 యూనిట్లు భారత్‌కు అందాయి. ఇంకో యూనిట్ నవంబర్ నాటికి అందే అవకాశముంది. తాజాగా మరో 5 యూనిట్ల కోసం భారత్ ఆసక్తి చూపుతోందని సమాచారం.

కెసిఆర్‌కు ఎదురుగా వచ్చే దమ్ముందా?

సూర్యాపేట,సెప్టెంబర్1(తెలంగాణ మంజీరా):

రాష్ట్రంలో నీటి సమస్యలు తీవ్రంగా మారుతున్నా ప్రభుత్వ పెద్దలు ప్రజా సమస్యలను పట్టించుకోకుండా అవినీతి సొమ్మును లెక్కించే పనిలో ఉన్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆరోపించారు సూర్యాపేటలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడుతున్నాయని జగదీశ్ రెడ్డి అన్నారు. కేసీఆర్ అంటే అనుక్షణం భయంతోనే రేవంత్ రెడ్డి రోత మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్‌ను ఎక్కువగా గుర్తు చేసుకునే వారిలో రేవంత్ రెడ్డిదే ప్రథమ స్థానమని ఎద్దేవా చేశారు. 'కేసీఆర్‌కు ఎదురుగా వచ్చే దమ్ము నీకుందా?' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి సచివాలయానికి ఎన్నిసార్లు వచ్చారో లెక్కలు తీయడానికి సిద్ధమా? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. వెలిగొండ ప్రాజెక్టుపై మాట్లాడే దమ్ము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎందుకు లేదని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. కళ్లముందే నీరు కనిపిస్తున్నా ఆ నీటిని ఆంధ్రా ప్రాంతానికి తరలిస్తుంటే అడ్డుకోలేని పరిస్థితికి ప్రభుత్వ అసమర్థత, అవినీతే కారణమని ఆరోపించారు. తనకు రాజకీయంగా ఎదగడానికి అవకాశం కల్పించిన మహబూబ్‌నగర్ జిల్లాకు రేవంత్ రెడ్డి ద్రోహం చేస్తున్నారని జగదీశ్ రెడ్డి విమర్శించారు. పాలమూరు ప్రాంతంలో మళ్లీ వలసలు పెరగడానికి ప్రభుత్వ విధానాలే కారణమవుతున్నాయని ఆరోపించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు అన్యాయం జరుగుతున్నా జిల్లా మంత్రులు నోరు మెదపడం లేదని ఆయన మండిపడ్డారు. కళ్ల ముందే నీటి సమస్యలు కనిపిస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలోని అనేక పట్టణాలు, పల్లెల్లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని జగదీశ్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 24 గంటల విద్యుత్, తాగునీటి సరఫరాపై దృష్టి పెట్టామని, ప్రస్తుత ప్రభుత్వం కరెంట్, నీరు అందించడంలో విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, వైఫల్యాలపై రేపటి నుంచి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరుబాట ప్రారంభమవుతుందని జగదీశ్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యంగా రైతాంగ సమస్యలు, వ్యవసాయ సంక్షోభంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ల్గ÷తాంగ సమస్యలు, వ్యవసాయ సంక్షోభంపై కేటీఆర్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో భారీ రైతు సభ నిర్వహించనున్నట్లు జగదీశ్ రెడ్డి తెలిపారు. ఈ సభకు రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడానికి సిద్ధమవుతున్నారని చెప్పారు. ఎన్ని ఆటంకాలు సృష్టించినా మిర్యాలగూడలో కేటీఆర్ రైతు సభను నిర్వహించి తీరుతామని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

పెన్షన్లతో ఆర్థిక భరోసా కుటుంబంలో పెరిగిన గౌరవం

మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి డ్వాక్రా సంఘాలను స్థాపించామని సీఎం తెలిపారు. తన తల్లికి వచ్చిన కష్టం ఎవరికీ రాకూడదని దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. ప్రస్తుతం మగవారితో సమానంగా ఆడవారు ఎదిగారని అన్నారు. భవిష్యత్తులో మగవారిని మించిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదని చెప్పుకొచ్చారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు ఇస్తూ ఆదుకుంటున్నామన్నారు. దేశంలో నాలుగు వేలు, ఆరువేలు, పదివేలు, పదిహేను వేలు పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఏపీనే అని అన్నారు. ఇప్పటి వరకూ 75 వేల 503 కోట్ల రూపాయలను పెన్షన్లు ఇచ్చామని.. ఆ డబ్బుతో మూడు పోలవరం ప్రాజెక్టులు కట్టవచ్చన్నారు. ఆర్థిక అసమానతలు పోవాలని.. అందరికీ సంక్షేమం అందాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నోసార్లు నరసాపురం వచ్చానని..అనేక పాలనా సంస్కరణలకు నాంది పలికామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మొగల్తూరులో లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదిక సభలో సీఎం మాట్లాడుతూ.. తనకు మొగల్తూరు కొత్తేమీ కాదన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రజా కార్యక్రమాల్లో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కోలుకోలేని విధ్వంసం జరిగిందని విమర్శించారు. అటువంటి పరిస్థితి నుంచి 94 శాతం సీట్లలో, 54 శాతం ఓట్లతో కూటమిని ప్రజలు గెలిపించారని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ఇంకా బాగా జరగాలి.. అందుకోసం సలహాలు, సూచనలు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. సంక్షేమం పేదవాడిని నిలబెట్టాలి.. తాత్కాలిక ఉపశమనం ఉండాలన్నారు. చైనా సామెతను ఉదాహరిస్తూ..చేపలు అందించడం కాదు..చేపలు పట్టించడం నేర్పాలని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వయం సమృద్ధి సాధించాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. ఆడ బిడ్డలు ఎక్కడికి వెళ్లాలన్నా.. ఉచిత బస్సులు తెచ్చాం. దీపం పథకం ద్వారా 3 సిలిండర్లు ఇస్తున్నాం. పేదల సేవ కోసమే మొగల్తూరు వచ్చాను. సీఎం స్థాయిలో అనేక మార్పులు చేశాను. ఎంత సేవ చేసినా మీ రుణం తీర్చుకోలేను. అనేక సంస్కరణలకు నాంది పలికాం.. ప్రజా చైతన్య కార్యక్రమాలు తెచ్చాం. ఎన్నికల్లో మీరిచ్చిన తీర్పును ఎన్నటికీ మర్చిపోలేను. వైకాపా హయాంలో రాష్ట్రానికి కోలుకోలేని నష్టం జరిగింది. కూటమిగా ఏర్పడి రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నాం. 45 సంవత్సరాలుగా వెనుకబడిన వర్గాలు తెదేపాని అంటిపెట్టుకునే ఉన్నాయి. ఆర్టీసీలో మహిళా కండక్టర్ల వ్యవస్థను తీసుకొచ్చాం. త్వరలో మహిళా డ్రైవర్ల వ్యవస్థను తీసుకొస్తాం. వడ్డెర సమాజిక వర్గానికి మైనింగ్ లీజులు పెట్టాం. గౌడ్ కులానికి మద్యంషాపులు కేటాయిస్తున్నాం. డీఎస్సీపై వైకాపా 350 కేసులు వేసింది. వైకాపా చేస్తోన్న ప్రచారాన్ని డీఎస్సీ ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్లు పెంచాం. పేదల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. పేదలకు చేయూతనిస్తే ఏదైనా సాధించే సత్తా ఉంటుందని చంద్రబాబు అన్నారు. కొన్ని రోజుల్లో ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయని.. వాటిని మహిళలు నడపాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. డ్వాక్రా ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అయ్యేలా చూస్తామని చెప్పారు. మత్స్యకారులకు వేట విరామ సమయంలో ఆర్థిక సహాయాన్ని ఇవ్వడాన్ని తానే ప్రారంభించానని తెలిపారు. ఎలాంటి మంచి పనులు చేసినా అడ్డుపడుతున్నారని ప్రతిపక్షంపై మండిపడ్డారు. ఏజెన్సీలోని పిల్లలకు మెరుగైన విద్య అందిస్తే, ప్రపంచంలోనే మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అన్నారు. వాటన్నింటికీ గొడ్డలి పార్టీ అడ్డుపడుతోందని విమర్శించారు. 'ఎంత అడ్డుపడినా నా ఆశయాన్ని ఆపలేరు' అని స్పష్టం చేశారు. డీఎస్సీని అడ్డుకోవడానికి 350 పిటిషన్లు వేశారని.. పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తే, కోడిగుడ్డుకు ఈకలు పీకుతున్నట్లు వ్యవహరిస్తున్నారంటూ ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన కాంగ్రెస్ నాయకులు

త్వరలో బిఆర్ఎస్ పార్టీలో చేరనున్న చిట్కుల్ కాంగ్రెస్ ముఖ్య నేతలు

పటాన్‌చెరు, తెలంగాణ మంజీరా న్యూస్ :

నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల బిఆర్ఎస్ ఇన్‌చార్జ్, మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కో–ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి,వ మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ తో కలిసి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని కోకాపేట లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో చిట్కుల్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు వల్లెపు వెంకటేష్, రాజ్ కుమార్, మురళి యాదవ్, కాంగ్రెస్ నాయకులు మడగుల సంతోష్, మంజలి శ్రీను, వల్లెపు రాయుడు, వెంకట్ పాల్గొన్నారు. చిట్కుల్ గ్రామ అభివృద్ధి, ప్రజా సమ స్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ పార్టీతో కలిసి పనిచేయాలనే ఆసక్తిని కాంగ్రెస్ నాయకులు వ్యక్తం చేసినట్లు తెలిసింది. త్వరలోనే పలువురు చిట్కుల్ కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు ఈ సందర్భంగా సంకేతాలు వెలువడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి, చిట్కుల్ గ్రామ ప్రజల సంక్షేమం కోసం సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న ప్రజా ఉద్యమాలు, ప్రజల సమస్యలపై పార్టీ నాయకత్వం చేస్తున్న పోరాటం పట్ల ఆకర్షితులై పలువురు నాయకులు పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు. త్వరలో చిట్కుల్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు నాయకులు వెల్లడించారు. ఈ పరిణామం పటాన్‌చెరు నియోజకవర్గ రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్స్ తలారి ఆంజనేయులు, బేగరి వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, గుండారపు సంపత్ పాల్గొన్నారు.

ప్రజాపాలన వెయ్యి రోజులు తెలంగాణలో మార్పుకు నాంది..!

ప్రజల జీవితాల్లో సంక్షేమ పథకాలతో మార్పు..!

మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన వెయ్యి రోజులు ప్రజల జీవితాల్లో మార్పుకు నాంది పలికాయని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజిరెడ్డి అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.రైతు భరోసా, రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఆరోగ్యశ్రీ వంటి పథకాల అమలుతో ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు కనిపిస్తోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదని విమర్శించారు. అధికారంలో ఉన్న సమయంలో రహదారులు, మౌలిక వసతులు, ప్రజా సమస్యలను పట్టించుకోని వారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రశ్నించడం సమంజసం కాదన్నారు. కేసీఆర్ 1000 రోజుల పదవీకాలంలో జీతభత్యాలు, భద్రత, బుల్లెట్‌ప్రూఫ్ వాహనాల కోసం ప్రభుత్వం రూ.22 కోట్లు ఖర్చు చేసిందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ విఫలమయ్యారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడు అంటే ప్రజల మధ్య నిరంతరం ఉంటూ వారి సమస్యలపై పోరాడే వ్యక్తి అని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్నారని పేర్కొన్నారు.పార్టీలు మారుతూ పదవులు పొందేందుకు సమయం ఉన్న సునీత లక్ష్మారెడ్డికి నియోజకవర్గ అభివృద్ధిపై మాత్రం ఎందుకు శ్రద్ధ లేకపోయిందని ప్రశ్నించారు.

నారాయణరెడ్డి 11వ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, తెలంగాణ మంజీరా న్యూస్ :

కల్హేర్ మండల పరిధిలోని బీబీపేట్ గ్రామ సీనియర్ నాయకులు మహారెడ్డి నారాయణ్ రెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి నివాసానికి వెళ్లి వారి ఫోటో కు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్ పాటిల్, మహారెడ్డి మహిపాల్ రెడ్డి, నరసింహ రెడ్డి, సిడిసి మాజీ చైర్మన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, సంతోష్ రెడ్డి,సాయిలు సర్పంచ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నిరసన ధర్నాను విజయవంతం చేయాలి..!

మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సార రామగౌడ్

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

కౌడిపల్లిలో ఈ నెల 3వ తేదీన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించనున్న నిరసన ధర్నా కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సార రామగౌడ్ పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేటికి వెయ్యి రోజులు గడుస్తున్నా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయ లేదని ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 420 హామీలు అమలు కాకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రంలో నిరసన ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రైతులకు సకాలంలో యూరియా అందించకుండా యాప్ విధానాన్ని ఏర్పాటు చేసి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. రైతు భరోసా కింద ఎకరాకు సంవత్సరానికి రూ.15 వేల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని ఇచ్చిన హామీని కూడా అమలు చేయలేదని ఆరోపించారు.అదేవిధంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడంతో మోటార్లు, స్టార్టర్లు కాలిపోతూ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ గురువారం నిర్వహించే ధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సర్పం చులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పీటీసీలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై నిరసన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా శ్రీ శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగ

-పోతురాజుల విన్యాసాలు... శివసత్తుల సిగాలు..! -మహిళలు బోనాలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు..!

-చిన్నారుల ఆట, పాట అంగరంగవైభవంగా బోనాల సంబరాలు

జహీరాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :

శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా అమ్మ వారికి బోనాలు సమర్పించారు. సోమవారం మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామంలో శ్రీ శ్రీ పోచమ్మ తల్లికి గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, మహళలు బోనాలు సమర్పించారు. ఉదయం నుండి అభిషేకం, అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఓడిబియ్యం, నైవేద్యం, సమర్పించారు. డోలు వాయిద్యాల మధ్య శివ సత్తుల సిగాలు, పోతు రాజుల విన్యాసాలు, ఆట, పాటలతో బోనాలు తీస్తూ, గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి మూడవ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు, భక్తులు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి కృపాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఉండాలని, గ్రామం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో కళకళలాడాలని అమ్మవారిని కోరుకున్నారు. భక్తి, ఆధ్యాత్మికత, గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ వార్షికోత్సవం గ్రామ ప్రజలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమలో గ్రామస్థులు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భరత్ సాయి రెడ్డి, పాలక్ పటేల్ ల నిశ్చితార్థం..!

హైదరాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :

రంగారెడ్డి జిల్లా వట్టి నాగులపల్లిలోని ఇవంతర కన్వెన్షన్ లో సోమవారం రాత్రి టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి నిర్మల దంపతుల కుమారుడు భరత్ సాయి రెడ్డితో రమేష్ పటేల్ – మాయ పటేల్ దంపతుల కుమార్తె పాలక్ పటేల్ నిశ్చితార్థం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజ నరసింహ, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.

పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలి..!

ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఫౌండేషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి..! -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు కష్టపడి చదువుతూ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించగలరని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3, గ్రూప్–4, ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్, పోలీస్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించి ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి పోటీ పరీక్షకు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పోటీ పడుతున్నారని, అందువల్ల పోటీని చూసి నిరుత్సాహపడకుండా వంద శాతం శ్రమ, ఏకాగ్రత, పట్టుదలతో లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణ ద్వారా వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు పరీక్షల విధానం, సిలబస్, ప్రాథమిక అంశాలు, సాధారణ అవగాహన తదితర అంశాల్లో అవసరమైన మార్గదర్శకత్వం లభించనుందని బిసి సంక్షేమ అధికారి జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్, శిక్షకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన లేని డాక్టర్లు.. ప్రజల ప్రాణాలతో చెలగాటం..!

-ప్రాణయ సౌకర్యం ఉండదు... పట్టించుకునే అధికారులు కరువు-ఆసుపత్రిలో తనిఖీలో డిఎంహెచ్ వో నిర్లక్ష్యం.. ఎందుకు..?

-ప్రభుత్వం ఆర్ఎంపి డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి -శిశువు మృతి... కుటుంబ సభ్యుల అరోపణ

నారాయణఖేడ్, తెలంగాణ మంజీరా న్యూస్ :

కంగ్టి కూడలిలో రోదిస్తున్న తల్లి కంగ్టి మండల పరదిలోని రాసోల్ గ్రామం అవగాహనా లేక, ఎవరికీ ఆశ్రయించకుండా శిశువు మృతి మండలం లోని రాసోల్ గ్రామానికి చెందిన జెట్టి స్వరూప భర్త బాలాజీ (20)రోజుల శిశువు మృతి చెందిందని తల్లి స్వరూప తెలిపింది, సోమవారం నాడు మండలం లోని తడ్కల్ గ్రామంలో ప్రైవేట్ ఆసుపత్రి బాలాజీ పవర్,డాక్టర్ రాములు దగ్గర వైద్యం చేయించు కున్నామని కానీ తక్కువ కాలేదని, రాత్రి జ్వరం ఎక్కువవ్వడంతో నారాయణ ఖేడ్ ఆసుపత్రి కీ తీసుకెళ్లాలని మార్గ మధ్యలో మృతి చెందారు. చిన్నారి తల్లి దండ్రుల రోదనలు భోరున కన్నీళ్లు పెట్టుకున్నారు. కంగ్టి మండలంలో కొందరు ఆర్ఎంపీలు అర్హతకు మించి వైద్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కంగ్టి మండల కేంద్రంలో సుమారు 10 నుంచి 15 మంది, తడ్కల్‌లో మరో ఆరుగురు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లోనూ క్లినిక్‌లు కొనసాగుతున్నట్లు సమాచారం. జ్వరం, తలనొప్పి, కంటినొప్పి, ఒళ్లు నొప్పులు వంటి సమస్యలకు కూడా ఇంజెక్షన్లు, మందులు ఇస్తున్నారని, ఎక్కడ నొప్పి ఉంటే అక్కడే ఇంజెక్షన్ వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు ఆర్ఎంపీల వద్ద పనిచేసిన వారు ఆ తర్వాత సొంతంగా క్లినిక్‌లు పెట్టుకుని వైద్యం చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. మరోవైపు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలకు వచ్చిన సమయంలో కొన్ని క్లినిక్‌ల షట్టర్లు మూసివేస్తున్నారని, అధికారులు వెళ్లిన తర్వాత తిరిగి తెరుస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీనిపై అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తే అసలు విషయం బయటపడుతుందని స్థానికులు అంటున్నారు. కంగ్టి ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల వైద్యం ఉన్న రాత్రివేళ అత్యవసర సమయంలో కొందరు ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారని తెలుస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలతో కొందరు సిబ్బంది చికాకుగా మాట్లాడుతున్నారనే ఆరోపణలతో కొందరు ఆసుపత్రికి వెళ్లకుండా ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. దీంతో నారాయణఖేడ్, నిజామాబాద్, బీదర్ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని అంటున్నారు. ఆర్ఎంపీల క్లినిక్‌లపై తనిఖీలు ఎప్పుడు చేపడతారో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చెప్పాల్సి ఉంది. ఈ వ్యవహారంపై మండల వైద్యాధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్పందించి వాస్తవాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు రైతుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ధర్నా..!

22ఏ నిషేధిత జాబితా నుంచి రైతుల భూములను తొలగించాలి

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

నర్సాపూర్ రైతుల సమస్యల పరిష్కారం కోసం, 22ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న రైతుల భూములను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణ కేంద్రంలో బుధవారం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ రాజేందర్ తెలిపారు. ఈ నెల2న ఉదయం 10 గంటలకు నర్సాపూర్ బస్టాండ్ ఎదురుగా ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. అలాగే బీజేపీ రాష్ట్ర స్థాయి నాయకులు, సీనియర్ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు, వివిధ మోర్చాల బాధ్యులు, మండల, పట్టణ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు రాజేందర్, మండల అధ్యక్షుడు రాకేష్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మహిపాల్, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వార్త కథనాలకు స్పందన

ప్రజల కష్టాలను తెలుసుకున్న న్యూస్ పేపర్

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్. :

ఇటీవల సునీత లక్ష్మారెడ్డి కాలనీలో తెలంగాణ మంజీరా లో వచ్చిన వార్తలు హాట్ టాపిక్ గా మారిపోయాయి సర్వే నంబర్ 79 ప్రభుత్వ భూములు లబ్ధిదారులకు 49 చదరం గజముల స్థలము ఇవ్వడం జరిగింది అట్టి స్థలములో ప్రభుత్వ నిబంధన ప్రకారము అమ్మ రాదు కొనరాదు కిరాయిలో కూడా ఇవ్వకూడదు ఇట్టి కాలనీలో 75% లబ్ధిదారులు అమ్ముకోవడం జరిగింది ప్రభుత్వ ప్లాన్ ప్రకారము ఇందు నిర్మించుకోవాలని ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కారు ఇక్కడ ఉన్న లబ్ధిదారులు మరో రెండు కాలనీలో కూడా సర్టిఫికెట్లు సంపాదించుకొని అనుకోవడం జరుగుతుంది సరైన లబ్ధిదారులకు అందని ద్రాక్షగా మిగిలిపోయింది డబుల్ బెడ్ రూములు 550 ఉంటే 9000 దరఖాస్తు రావడం జరిగింది వీటిని పరిశీలించి న్యాయపరంగా ఇల్లు లేని పేదలకు ఇవ్వాలని బిజెపి నేత వెంకట్ నాగేందర్ రోడ్ డిమాండ్ చేశారు సునీత లక్ష్మారెడ్డి కాలనీలో అమ్ముకుంటున్న అధికారులు చోద్యం చూస్తున్నారు మళ్లీ వీళ్లకు డబుల్ బెడ్ రూమ్ లో అవకాశమిస్తే ఉద్యమం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు సునీత లక్ష్మారెడ్డిలో సమగ్ర విచారణ చేసి అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి సీనియర్ నేత వెంకట్ నాగేంద్ర గౌడ్ తెలంగాణ మంజీరా పత్రిక విలేకరికి తెలియజేయడం జరిగింది నిజాలు బయటపెట్టి పత్రికా విలేకరులను బెదిరిస్తే సహించేది లేదని దీనిపై స్థానిక ఎమ్మార్వో ఆర్డీవో జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. ఒకవేళ చర్యలు తీసుకొని యెడల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. సునీతా లక్ష్మారెడ్డి కాలనీలో వచ్చినటువంటి వార్త వాస్తవం కాదా నిజాలు బయటపెట్టే విలేఖరికి ఫోన్లు ఎందుకు చేస్తున్నారో ఉన్నది ఉన్నట్లుగా ప్రజలకు తెలియజేయడానికి నిజాన్ని నిర్భయంగా రాసిన విలేకరిపై ఫోన్ చేసి బెదిరించడం సమంజసం కాదని ఇప్పటికైనా అధికార యంత్రాంగం కళ్ళు తెరిచి ప్రభుత్వ భూమి 79 సునీత లక్ష్మారెడ్డి కాలనీలో సర్వే చేయగలరని బిజెపి సీనియర్ నేత వెంకట్, నాగేందర్ గౌడ్ తెలిపారు.

మండల సర్వసభ్య సమావేశంలో సమస్యల పరిష్కారం..!

నారాయణఖేడ్, తెలంగాణ మంజీరా న్యూస్ :

కల్హేర్ మండల సర్వసభ్య సమావేశంలో సమస్యల పరిష్కారంపై అధికారులకు అడిగి తెలుసు కున్నారు. శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ శాఖల ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లా డుతూ మండల పరిధిలోని గ్రామాల సమస్యల పరిష్కారం, రైతాంగ సంక్షేమం, రహ దారుల మరమ్మతులు, విద్య, వైద్య సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిం చాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనంతరం కల్హేర్ మండల కేంద్రానికి చెందిన పలువురికి నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది సహజం..!

ఎల్లయ్య హోమ్‌గార్డు సేవలు అభినందనీయం

వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

మంగళవారం నాటికి 60 సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవీ విరమణ పొందుతున్న ఎల్లయ్య హోమ్‌గార్డ్ను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ పరితోష్ పంకజ్ ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ అనంతరం కూడా పోలీసు శాఖ తరఫున ఎల్లయ్యకు, ఆయన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. పదవీ విరమణ అనంతరం ఆయన కుటుంబంతో సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హోమ్‌గార్డ్ కమాండెంట్ ఆర్. వెంకటేశ్వర్లు, ఏఆర్ డీఎస్పీ నరేందర్, ఆర్ఐ డానియెల్, పదవీ విరమణ పొందుతున్న ఎల్లయ్య కుటుంబ సభ్యులు, హోమ్‌గార్డ్ ప్రెసిడెంట్ జితేందర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్లో అనుమతి లేని ప్రైవేట్ ఆసుపత్రి సీజ్

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్.

పట్టణం లోని న్యూ అమ్మ చిన్నపిల్లల జనరల్ హాస్పిటల్ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గణేష్ వర్ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీ చేశారు. ఆస్ప టల్ నిర్వాహన అవసరమైన రిజిస్ట్రేషన్ అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నట్లు గుర్తిం చిన అధికారులు ఓపిఐపి రిజిస్టర్తో పాటు పేషెంట్ల వివరాలను పరిశీలించారు ఆస్పత్రి డాక్టర్ ఎల్ కిరణ్ కుమార్ విచారించి నోటీసు జారీ చేశారు వెంటనే ఆసుపత్ని మూసి వేశారు. నోటీసులు కడుగులోకి సమాధానం ఇవ్వాలని వైద్య అధికారులు ఆదేశిం చడం జరిగింది. ఎవరైనా అనుమతులు లేకుండా వివిధ గ్రామాలలో ఆర్ఎంపీలు ఆస్ప త్రిలో పెట్టుకున్నా తమ అనుమతులు తప్పకుండా ఉండాలని లేనిచో చర్యలు తీసు కుంటామని వైద్య శాఖ అధికారులు తెలిపారు.

ఘనంగా సీపీఎస్ విద్రోహ దినం

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సమీకృత కలెక్టరేట్ కాంప్లెక్స్ (×జజ) లో టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో సీపీఎస్ విద్రోహ దినం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. టీజీఈజేఏసీ చైర్మన్ మొహమ్మద్ జావేద్ అలీ, సెక్రటరీ జనరల్ డాక్టర్ వైద్యనాథ్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులు తమ వేతనాల నుంచి సంవత్సరాల తరబడి చెల్లించిన మొత్తానికి భద్రత కల్పించడంతో పాటు, పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం గడిపే విధంగా పెన్షన్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని నాయ కులు కోరారు. సీపీఎస్ రద్దు, ఓపీఎస్ పునరుద్ధరణ, పెండింగ్ లో ఉన్న డీఏలు, పీఆర్సీ అమలు కోసం ఉద్యోగ సంఘాలు చేస్తున్న పోరాటానికి అన్ని వర్గాల ఉద్యోగులు ఐక్యంగా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ సెక్రెటరీ వేల్పూరు రవి, అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, టీఎన్జీఎస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు నిర్మల రాజకుమారి, హెచ్.డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, రాష్ట్ర పంచాయితీ కార్యదర్శుల అధ్యక్షులు బలరాం, టీజీవో సెక్రెటరీ సంతోష్, తాలూకా అధ్యక్షులు ప్రమోద్ కుమార్, యాదవ్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సాయిలు, సోమశేఖర్, 4వ తరగతి ఉద్యోగ సంఘం అధ్యక్షులు మహమ్మద్ షరీఫ్, వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు..

ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ కూడా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి..!

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ. మరియు తపస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈరోజు జిల్లాలోని అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తపస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దత్తాత్రి, సుధాకర్ అన్నారు ఈ సందర్భంగా జిల్లా లోని దాదాపు అన్ని పాఠశాలలో ఈరోజు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

ఘనంగా ఎల్ఐసీ 70వ వార్షికోత్సవం..! -పోష్ చట్టంపై న్యాయ అవగాహన

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) 70వ వార్షికోత్సవం సందర్భంగా ఎల్ఐసీ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎల్ఐసీ డే సందర్భంగా అధికారులు, ఉద్యోగులు, ఏజెంట్లు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. పని ప్రదేశంలో లైంగిక వేధింపులుగా పరిగణించబడే అంశాలు, ఫిర్యాదు చేసే విధానం, అంతర్గత ఫిర్యాదుల కమిటీ పాత్ర, బాధ్యతలు, ఫిర్యాదులపై విచారణ ప్రక్రియ తదితర అంశాలను ఉద్యోగులు, ఎల్ఐసీ ఏజెంట్లుఇతర సిబ్బందికి వివరించారు. ఫిర్యాదుల విషయంలో గోప్యతను పాటించడం, బాధితులకు అవసరమైన సహకారం అందించడం వంటి అంశాల ప్రాముఖ్యతను తెలిపారు. మహిళలు తమ హక్కులు మరియు చట్టపరమైన రక్షణలపై అవగాహన కలిగి ఉండాలని, పని ప్రదేశంలో ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా చట్టబద్ధమైన మార్గంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. పని ప్రదేశంలో పరస్పర గౌరవం, సమానత్వం సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ బాలరాజు, ఎల్ఐసీ ఉద్యోగులు, ఏజెంట్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో చట్టానికి సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు పాల్గొన్న వారి సందేహాలను నివృత్తి చేశారు.